www.suryaa.com
సూర్య
17వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
సోమవారం 09, సెప్టెంబర్ 2024 పేజీలు - 8

# వరద బాధితులకు కొండపైన వర్తక సంఘం సభ్యులు విరాళం



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : బంగాళాఖాతంలో ఏర్పడినటువంటి అల్పపీడనం వలన ఇటీవల కురిసిన భారీ వర్షాలతో రాష్ట్రంలో ప్రకృతి వైపరీత్యాలతో సర్వస్వం కోల్పోయి అల్లాడుతున్న ప్రజలను ఆదుకోవడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు తమ వంతు సహాయంగా 1లక్ష రూపాయల చెక్కును సీఎం రిలీఫ్ ఫండ్‌కు విరాళంగా ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకి యాదగిరిగుట్ట కొండపైన వర్తక సంఘం సభ్యులు అందజేశారు.

### రెయిన్‌బో హాస్పిటల్ డాక్టర్ల నిర్లక్ష్యంతో


# ఐదు రోజుల పసికందు మృతి





దేవరకొండ, మేజర్‌న్యూస్ : దేవరకొండ పట్టణంలోని రెయిన్‌బో పిల్లల హాస్పిటల్‌లో డాక్టర్ నిర్లక్ష్యంతో ఐదు రోజుల పసికందు మృతి చెందిన ఘనట చోటుచేసుకుంది. వివారాల్లోకి వెళ్తే డిండి మండలం జాల్ తండా గ్రామపంచాయతీ పరిధిలోని సోమ్లా తండకు చెందిన ఇస్లావత్ జ్యోతి, రమేష్ దంపతులకు ఈ నెల 3 తారీకు ప్రభుత్వ ఆసుపత్రిలో పుట్టిన బాబుకు కామెర్లు రావడంతో దేవరకొండలోని ప్రైవేటు రెయిన్‌బో హాస్పిటల్ 7వ తారీఖును చే ర్పించారు. ఒకరోజు బాగానే ఉన్నాడు. శనివారం రోజు బాబుకు బాగాలేదు అని డాక్టర్స్‌కి ఫోన్‌చేస్తే లిఫ్ట్ చేయలేదు. హాస్పిటల్ సిబ్బంది కూడా స్పందించలేదు. ఆదివారం ఉదయం 7 గంటలకు డాక్టర్ బాబురాం వచ్చి బాలుని నోట్లో డ్రాప్స్ వేయగానే పరిస్థితి విషమించి చనిపోయాడు. డాక్టర్ బాబురాం నిర్లక్ష్యంతోనే శిశువు మృతిచెందినట్లు బంధువులు ఆసుపత్రి ఎదుట ఆందోళన చేపట్టారు.ఆసుపత్రి ముందు ధర్నాలు చేస్తూ హాస్పిటల్ అద్దాలు ధ్వంసం చేసి ఆందోళన వ్యక్తం చేశారు. బాబు మృతితో శోకసంద్రంలో మునిగారు. అధికారులు వెంటనే చొరవ తీసుకొని ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న డాక్టర్ బాబురాం ప్రైవేట్ క్లీనిక్‌ని సీజ్ చేయాలని కుటుంబ సభ్యులు డిమాండ్ చేశారు. కుటుంబ సభ్యులతో కలిసి సేవాలాల్ బంజారా సంఘం ఆధ్వర్యంలో చందు నాయక్ ధర్నా చేపట్టారు. వెంనటే అధికారులు చొరవ తీసుకొని హాస్పిటల్‌ను సీజ్‌చేసి బాధితులకు తగిన న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో బంజార సంఘం నాయకులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.






# దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్‌రాష్ట్ర నిందితుల అరెస్ట్

### 14 తులాల బంగారు ఆభరణాలు, 15 తులాల వెండి పట్టీలు, రెండు సెల్‌ఫోన్లు స్వాధీనం

### డిఎస్పీ కొలను శివరాం రెడ్డి

**నల్గొండ జిల్లా బ్యూరో**

దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్‌రాష్ట్ర నిందితుల అరెస్ట్ చేసినట్లు నల్గొండ జిల్లా డిఎస్పీ కొలను శివరాం రెడ్డి ఆదివారం నాడు విలేకరుల సమావేశంలో వెల్లడించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లాలో దొంగతాలను జరగకుండా ముందస్తు చర్యలలో భాగంగా డిఎస్పీ ఆధ్వర్యంలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తుండంగా కేతేపల్లి గ్రామంలో చర్చి ఏరియాలో ఎస్సై తన సిబ్బందితో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ఇద్దరు వ్యక్తులు అనుమానస్పదంగా ఉండడంతో వారిని ఫింగర్‌ప్రింట్ స్కానర్ ద్వారా పరిశీలింగా గతంలో వారు జైలుకు వెళ్లిన వివరాలు వెల్లడయ్యాయి. వారిని విచారించి తమ వద్ద ఉన్న బ్యాగును తనిఖీ చేయగా 14 తులలా బంగారు ఆభరణాలు, 15 తులాల వెండి పట్టీలు, రెండు సెల్‌ఫోన్లు లభ్యమయ్యాయి. దీంతో పోలీసులు వారిని అరెస్ట్ చేసి తరలించారు. వారిలో ఎ-1గా ఇట్ల గోపినాథ్‌పై ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ పోలీస్‌స్టేషన్ల పరిధిలో 17 దొంగతనం కేసులలో ముద్దాయిగా ఉండి శిక్ష అనుభవించాడు. ఎ-2 క్రిష్ణప్రసాద్‌తో కలిసి మరల దొంగత నాలు చేయుటకు పథకం వేసుకోని కేతిపల్లివద్ద పట్టుబడ్డారన్నారు. నిందుతుల వద్ద నుండి 14 తులలా బంగారు ఆభరణాలు, 15 తులాల వెండి పట్టీలు, రెండు సెల్‌ఫోన్లు స్వాధీనం పర్చుకున్నట్లు ఈ సందర్భంగా డిఎస్పీ వెల్లడించారు. ఈ నేరస్థులను పట్టుబడి చేయుటలో డిఎస్పీ కె. శివరాం రెడ్డి పర్యవేక్షణలో శాలిగౌరారం సిఐ కొండల్‌రెడ్డి కేతేపల్లి ఎస్సై శివతేజ, క్రైమ్ పార్టీ కానిస్టేబుల్ ఎ. అజిత్ రెడ్డి, జి. రాంబాబు, ఇతర సిబ్బందిని నల్గొండ ఎస్పీ శరత్ చంద్ర పవార్ అభినందించారు.

# బ్రిడ్జి కూలింది బస్ ఆగింది

### త్వరగా బస్ సర్వీస్ తీసుకురావాలి : సిపిఐ డిమాండ్

వివరాలు 8లో

### నాగార్జునసాగర్‌కు

# భారీగా వచ్చి చేరుతున్న వరద నీరు

### 24 క్రస్ట్ గేట్ల ద్వారా నీటి విడుదల

### సాగర్‌లో పెరిగిన పర్యాటకుల సందడి



నాగార్జునసాగర్ మేజర్ న్యూస్ః కృష్ణానది పరివాహక ప్రాంతంలో భారీ వర్షాలు పడుతుండడంతో నాగార్జునసాగర్ జలాశయం పైభాంగంలోరి ప్రాజెక్టులన్ని పూర్తిస్థాయిలో నిండుకొని క్రస్ట్‌గేట్ల ద్వారా నీటిని దిగువకు విడుదల చేస్తుండటంతో ఆదివారం నాగార్జునసాగర్ డ్యామ్‌గేట్లను ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. ఈ క్రమంలో ఆదివారం నాడు సెలవు దినం కావడంతో సాగర్‌డ్యాం వద్దకు తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్‌లోని పలు జిల్లాల నుండి పర్యాటకులు భారీ సంఖ్యలో సాగర్‌డ్యాంను సందర్శించారు. నాగార్జునసాగర్ డ్యాం 24 క్రస్ట్ గేట్ల ద్వారా దిగువకు నీటి విడుదల పరవళ్లు తొక్కుతున్న కృష్ణమ్మ జల సోయగాలు చూసేందుకు సందర్శకులు సుదార ప్రాంతాల నుంచి సాయంత్రం సమయానికి సైతం తరలి వచ్చారు. ముఖ్యంగా సాగర్ ప్రధాన డ్యాం మెయిన్ పవర్ హౌస్, ఎత్తిపోతల జలపాతం, అనుపు, బుద్ధవనం, విజయ విహార్‌ల వద్ద పర్యాటకుల తాకిడి అధికంగా ఉంది. ముఖ్యంగా పర్యాటకులు నాగార్జున సాగర్ ప్రధాన డ్యామ్ క్రస్ట్ గేట్ల ద్వారా జాలువారుతున్న కృష్ణమ్మ అందాలను వీక్షిస్తూ సరదాగా కాసేపు సెల్ఫీలు తీసుకున్నారు. కాగా ప్రస్తుతం నాగార్జునసాగర్ జలాశయానికి శ్రీశైలం ప్రాజెక్ట్ నుండి 2,99,236 క్యూసెక్కుల వరదనీరు సాగర్ జలాశయానికి వచ్చి చేరుతుంది. దీంతో నాగార్జునసాగర్ ప్రాజెక్టట అధికారులు 24 క్రస్ట్ గేట్లను ఎత్తి దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం నాగార్జునసాగర్ జలాశయం నీటిమట్టం 590 అడుగులకు గాను ప్రస్తుతం 589.80 అడుగులుగా ఉంది. పూర్తిస్థాయినీటి సామర్థ్యం 312 టిఎంసిలకు గాను ప్రస్తుతం 311.44 టిఎంసిలుగా నీరు నిల్వ ఉన్నట్లు ఎన్ఎస్‌పి ప్రాజెక్ట్ అధికారులు తెలిపారు.

# ప్రవేట్ థియేటర్‌ను ప్రారంభం చేసిన మంత్రి



నల్గొండ టౌన్, మేజర్ న్యూస్ : ప్రతి మనిషి తన జీవితంలో సాంకేతికతతో పాటు, వినోదాన్ని పొందితే మానసిక ప్రశాంతత ఉంటుందని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. ఆదివారం నల్లగొండ పట్టణంలోని శివాజినగర్‌లో పి-క్యూబ్ ప్రైవేట్ పార్టీ థియేటర్‌ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్లగొండ పట్టణంలో పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడానికి అనుకూలంగా ఇటువంటి వేదికలు ఏర్పాటు చేయడం హర్షనీయమన్నారు. సాంకేతిక విలువలతో కూడిన ఈ థియేటర్‌ను పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, నల్లగొండ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ బోద్దుపల్లి లక్ష్మి శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు అల్లి సుభాష్ యాదవ్, కౌన్సిలర్లు కేసాని వేణు గోపాల్ రెడ్డి, జానయ్య, ప్రదీప్ నాయక్, భాస్కర్, దుబ్బ అశోక్ సుందర్, యాదవ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు గంగుల చందు, వంశి యాదవ్, థియేటర్ నిర్వాహకులు లుర్వి యాదవ్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## మాజీ ఎంపీటీసీ గండు వసంతబస్వయ్య యాదవ్



బీబీనగర్,మేజర్,న్యూస్ః పేద ప్రజల కోసం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని వెంకిర్యాల మాజీ ఎంపీటీసీ గండు వసంతబస్వయ్య యాదవ్ అన్నారు.ఆదివారం నీలిమ హాస్పిటల్ సహకారంతో మండలంలోని వెంకిర్యాల గ్రామంలో మాజీ ఎంపీటీసీ గండు వసంతబస్వయ్య యాదవ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ గండు వసంతబస్వయ్య యాదవ్ మాట్లాడుతూ అన్ని రకాల వ్యాధుల నివారణకు నీలిమ ఆసుపత్రి ప్రత్యేక వైద్య బృందం గ్రామానికి వచ్చి ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారని ప్రజలందరు ఉచితంగా పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.ప్రతీ ఒక్కరు ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో చెరుకు కుమార్ గౌడ్,జంగ సతీష్,పొన్న పాండు,పొన్న సురేందర్,నరసింహ,టంగుటూరి మహేష్,ఆసుపత్రి ప్రతినిధులు డాక్టర్ భరత్ రెడ్డి,వైద్య సిబ్బంది,ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# కట్టుముళ్ల నారాయణ రెడ్డి మృతి పార్టీకి తీరని లోటు

## టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పున్న కైలాష్ నేత



మునుగోడు, మేజర్న్యూస్ : కట్టుముళ్ల నారాయణ రెడ్డి మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు ఆని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పున్న కైలాష్ నేత అన్నారు. మండలం లోని సింగారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కట్టుముళ్ల నారాయణ రెడ్డి గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం అకస్మాత్తుగా మృతి చెందారు.విషయం తెలుసుకున్న ఆయన సింగారం గ్రామంలో నారాయణ రెడ్డి పార్థీవ దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.ఈ కార్యక్రమం లో సింగారం గ్రామం మాజీ సర్పంచ్లు పోగుల జానకి ప్రకాష్,ఉప్పునూతల రమేష్, గ్రామ శాఖ అధ్యక్షుడు కుంభం చేన్నా రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుంభం భూపాల్ రెడ్డి, కుంభం వెంకట్ రెడ్డి, సోమగోని రమేష్, పగిళ్ళ శ్రీనివాస్, కుంభం రాంరెడ్డి, కుంభం లక్ష్మా రెడ్డి, కుంభం దయాకర్ రెడ్డి,ఇండ్ల నాగరాజు, పగిళ్ళ సత్యం, గుంటుక కృష్ణయ్య, మునగాల బ్రహ్మాచారీ పాల్గొన్నారు.

# సాగర్ ఎడమ కాలువకు వెంటనే నీళ్లు ఇవ్వాలి

## డిసిసిబి డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి

నేరేడుచర్ల మేజర్ న్యూస్ః వర్షంవల్ల తెగిన కట్టలకు గండ్లు పూడ్చి వెంటనే నీళ్లు ఇవ్వాలని డిసిసిబి డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి కోరారు. ఆదివారం నేరేడుచర్లలో



ఆయన విలేకరులతో మాట్లాడుతూ మునగాల గేట్ల వరకు అయిన నీళ్లు ఇచ్చి ఆదుకోవాలనా్రను. ఇంకా నాట్లు వేయకుండా చాలామంది రైతులు ఇబ్బంది పడుతున్నారన్నారు. నార్లుపోసి ఎక్కువ రోజులు కావడం వలన వెంటనే నాట్లు వేయకపోతే రైతులు నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. నీటి పారుదలశాఖమంత్రి ఉత్తమ్ కుమార్రెడ్డి చొరవ తీసుకొని నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని కోరారు. వర్షాలకు గండ్లు పడే ప్రమాదం ఉందని అధికారులు పర్యవేక్షించి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. నీటి మునిగిన పంట పొలాలను పరిశీలించి నష్టపరిహారం చెల్లించాలని కోరారు. ఈ సమావేశంలో నేరేడుచర్ల మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అరిబండి సురేష్ బాబు, మాజీ ఎంపిపి చెన్నబోయిన సైదులు, నాయకులు పిచ్చిరెడిడ, చిట్యాల శ్రీను, సైదిరెడ్డి, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# అమరుల ఆశయాలు సాధించాలి

## రజక వృత్తిదారుల సంఘం నాయకులు కొరట్ల శ్రీనివాస్



నడిగూడేం, మేజర్న్యూస్ : అమరుల ఆశయాలు సాధించాలని రజక వృత్తిదారుల సంఘం నాయకులు కొరట్ల శ్రీనివాస్ అన్నారు.ఆదివారం మండల కేంద్రం లో విద్యుత్ ఉద్యమం లో అమరుడైన సత్తెనపల్లి రామ కృష్ణ 24వ వర్ధంతి మండల రజక వృత్తి దారుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించి మాట్లాడారు.రామకృష్ణ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. విద్యుత్ ఉద్యమంలో తమ ప్రాణాలు అర్పించిన అమర వీరుల త్యాగ ఫలితమే నేటి ఉచిత విద్యుత్ అన్నారు. ఈ కార్యక్రమంలో రజక వృత్తి దారుల సంఘం జిల్లా నాయకులు ముసుకు వీరస్వామి, కొరట్ల ప్రసాద్,బొడ్డు లచ్చయ్య,శ్రీరాముల వెంకన్న,చిన్న వెంకన్న,శేఖర్ ఉన్నారు.

# వీడ్కోలు సమావేశంలో పాల్గొన్న ఇస్లావత్ ఫుల్‌సింగ్ నాయక్



చింతపల్లి, మేజర్న్యూస్ : చింతపల్లి మండలం రోటిగడ్డ తండా గ్రామ పంచాయతీ లోని ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు మల్లికార్జున్ బదిలీపై వెళ్తున్న సందర్భంగా గ్రామంలో వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి గురువా రావు, మాజీ సర్పంచ్ ఇస్లావత్ పద్మ పూల్ సింగ్ నాయక్, పిఆర్టియు సంఘం నాయకులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, స్నేహితులు, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారుడి మృతి బాధాకరం



వలిగొండ, మేజర్న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో అనేక నిర్బంధాలను ఎదుర్కొని జైలు జీవితాన్ని గడిపిన నకిరేకల్ ముద్దుబిడ్డ మలిదశ ఉద్యమకారుడు యానాల లింగారెడ్డి ఆదివారం పాముకాటుతో మృతి చెందడం బాధాకరమని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఉద్యమకారుడు మృతుడు లింగారెడ్డి తాను తెలంగాణ రాష్ట్ర సాధన కోసం నల్లగొండ జిల్లా జైలులో 26 రోజులు గడిపిన ఆ జ్ఞాపకాలు. మరచిపోలేనివని ఆయన బాధతో ఆవేదన వ్యక్తం చేశారు ఉద్యమకారులకు న్యాయం జరుగుతున్నదని లోపే మృతి చెందడం ఉద్యమకారులకు తీరనిలోటని ఆయన అన్నారు.

**రామన్నపేట :** తెలంగాణ ఉద్యమకారుడు యానాల లింగారెడ్డి అకాల మరణాన్ని



చింతిస్తూ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని సుభా ష్ సెంటర్ వద్ద నాయకులు లింగారెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు నోముల శంకర్, మైనార్టీ సెల్ రాష్ట్ర కన్వీనర్ ఎస్.కె చాంద్, ఉస్మానియా యూనివర్సిటీ ఉద్యమ నాయకులు డాక్టర్ నకిరేకంటి అశోక్ కుమార్, ఉద్యమ నాయకులు బొడ్డుపల్లి లింగయ్య,ఎండి ఇమామ్, నక్క శంకర్, చోల్లేటి పాండురంగ చారి, యాదయ్య, మోటే రమేష్, రెబ్బాస్ రాములు, రేపాక లింగస్వామి పాల్గొన్నారు.

# నల్లగొండ జిల్లా ప్రెస్‌క్లబ్ కార్యదర్శిగా దాసిరెడ్డి శ్రీనివాసరెడ్డి

నాగార్జునసాగర్ మేజర్ న్యూస్ః టియుడబ్ల్యూజే (ఐజెయు) నల్గొండ జిల్లా ప్రెస్‌క్లబ్ జిల్లా కార్యదర్శిగా నాగార్జునసాగర్‌కు చెందిన దాసిరెడ్డి శ్రీనివాసరెడ్డి (సూర్య దినపత్రిక) నియమితులయ్యారు. ఈ మేరకు టియుడబ్ల్యూజే (ఐజెయు) నల్గొండ జిల్లా యూనియన్ అధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డి నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా దాసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ యూనియన్ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. నాపై నమ్మకం ఉంచి నన్ను జిల్లా ప్రెస్‌క్లబ్ కార్యదర్శిగా నియమించినందుకు గాను ప్రెస్ అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర నాయకులు ప్రభాకర్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డిల తోపాటు రాష్ట్ర నాయకులకు, జిల్లాలోని సీనియర్ జర్నలిస్ట్‌లకు ధన్యవాదాలు తెలిపారు.

***శ్రీనివాస్‌రెడ్డికి నాగార్జున సాగర్ పాత్రికేయుల సన్మానం***

టియుడబ్ల్యూజే (ఐజేయు) నల్లగొండ జిల్లా ప్రెస్‌క్లబ్ కార్యదర్శిగా నియమితులైన సీనియర్ పాత్రికేయుడు, గత 30 సంవత్సరాలుగా నాగార్జునసాగర్ కేంద్రంగా చేసుకొని వివిధ దినపత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియాలో తనకంటూ ప్రత్యేక ముద్ర వేసుకున్న దాసిరెడ్డి శ్రీనివాసరెడ్డి(సూర్య దినపత్రిక) ఎన్నికైన సందర్భంగా ఆదవారం నాడు నాగార్జునసాగర్ స్థానిక పాత్రికేయుల బృందం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు విలేఖర్లు మాట్లాడుతూ నాగార్జున సాగర్ కేంద్రం నుండి నల్గొండ జిల్లా ప్రెస్ క్లబ్ జిల్లా కార్యదర్శిగా ఎన్నిక కావడం తమకు ఎంతో గర్వకారణంగా ఉందని నల్గొండ జిల్లా టియుడబ్ల్యూజె (ఐజెయు) నల్గొండ జిల్లా అధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డి, తెలంగాణ రాష్ట్ర కమిటీ నాయకులు, విరహత్ అలీ, ప్రభాకర్ రెడ్డి, ముఖ్యంగా ప్రెస్‌అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్‌రెడ్డి నాగార్జున సాగర్ పాత్రికేయుల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో ఆంధ్రజ్యోతి నరసింహ, వివి రెడ్డి, సాక్షి, మన తెలంగాణ ప్రకాష్, గ్లోబల్ న్యూస్ ఛానల్ ఎండి వై. శ్యామ్ కుమార్, యోబు రాజు, వార్త అప్పారావు, మెట్రో ఎస్ ఎస్ న్యూస్ సాయి తదితరులు సన్మానించిన వారిలో ఉన్నారు.



# నిభంధనలు అతిక్రమించి డిజేలు ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు



నడిగూడేం, మేజర్‌న్యూస్ : నిభంధనలు అతిక్రమించి డిజేలు ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు తప్పవని ఏఎస్ఐ అన్నారు. శనివారం నడిగూడేం పోలీస్ స్టేషన్ లో వినాయక చవితి సంధర్భంగా డిజే నిర్వాహకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు గణేష్ నవరాత్రుల సంధర్భంగా మండపాల వద్ద ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బ తీసే విధంగా డిజే లుయ పెట్టి ప్రజా శాంతికి భంగం కలిగించే విధంగా వ్యవహరించవద్దాన్నారు. శబ్ద కాలుష్యం నివారించేందుకు డిజే నిర్వాహకులు ప్రభుత్వ నిర్ణయానికి సహకరించాలన్నారు. నిభంధనలు పటించని వారిపై డిజేలు సీజ్ చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో ఏఎస్ఐ జగన్నాధం సిబ్బంది ఉన్నారు.

**కోదాడ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు వివాహాలు మరియు ఇతర



ఏ రకమైన వేడుకలలోనైనా, గణేష్ ఉత్సవాలలోనూ, ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బతీసే విధంగా, ప్రజాశాంతికి భంగం కలిగించే విదంగా డి.జెలను పెట్టి శబ్ద కాలుష్యాన్ని చేయకూడదని, ఎవరైనా ఉత్తర్వులను అతిక్రమించినచో అట్టి డి.జె ఆపరేటర్, వేడుక నిర్వహించే వారిపైన చట్ట ప్రకారం చర్య తీసుకొని అట్టి డి.జెలను సీజ్ చేస్తామని పట్టణ సీఐ రాము హెచ్చరించారు. శనివారం పట్టణ పోలీస్ స్టేషన్లో బీజే ఓనర్లు, ఆపరేటర్లతో సీఐ సమావేశం నిర్వహించారు.



**చింతపల్లి :** చింతపల్లి మండలంలోని గణేష్ మండపం నిర్వాహకులు చింతపల్లి పోలీస్ స్టేషన్‌లో ఆన్‌లైన్ ఆన్లైన్ చేయించుకోవాలని చింతపల్లి ఎస్ఐ బి.యాదయ్య నిర్వాహకులకు సూచించారు. చింతపల్లి మండలంలో 34 గ్రామపంచాయతీలు ఉన్నాయని, ప్రతి గ్రామంలో ఏర్పాటు చేసే ప్రతి మండపం వద్ద నిర్వాహకులు పోలీసుల సూచనలు పాటించాలని చింతపల్లి ఎస్ఐ బి.యాదయ్య తెలిపారు. ప్రతి విగ్రహనికి పోలీస్ వారి నుండి తప్పని సరిగా పర్మిషన్ తీసుకొని ఉండాలి. మండపం రోడ్‌కి అడ్డంగా పెట్టి ప్రయాణికులకు ఇబ్బంది కలిగించొద్దు అని అన్నారు. మండపానికి కరెంట్, ల్యాండ్ ఓనర్ అనుమతులు ఉండాలి. మండపం వద్ద షాట్ సార్క్యూట్ కాకుండా చూసుకోవాలి, అతుకులు ఉండి, ఇన్సూలేషన్ కట్ అయి ఉన్న కరెంటు వైర్‌లు ఉపయోగించకూడదు. మండపం వద్ద నీళ్ల డ్రమ్ము నిండా నీరు, సంచులలో ఇసుక నింపి పెట్టాలి. మండపం వద్ద స్పీకర్లు ఉదయం 05.30 గంటల నుండి రాత్రి 10.00 గంటల వరకు మాత్రమే పెట్టాలి, మరియు సౌండ్ తక్కువగా పెట్టాలి. సౌండ్ ఇతరులు తిట్టుకునే విదంగా ఉండకూడదు. పండగ వల్ల మీ మీ ఇళ్లల్లో సంతోషం ఉండాలి, కానీ విషాదం ఏర్పడే విదంగా ఉండరాదు. పండగ అంటే సంతోషం కదా అని ఇతరులను ఇబ్బంది పెట్టి మీరు సంతోషపడరాదు. నిమజ్జనం రోజు రాత్రి వరకు ఉండకుండా తొందరగా తగు జాగ్రత్తలు తీసుకొని నిమజ్జనం చేయాలి. డి.జే.లు పెట్టినట్లయితే అట్టి డి.జే.లను సీజ్ చేసి కేసు నమోదు చేయబడునని ఎస్ఐ బి.యాదయ్య తెలిపారు.

### అక్రమంగా బెల్ట్ షాప్‌లు నడిపి

## గ్రామ అభివృద్ధిని దూరం చేసుకోవద్దు

### కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు

మునుగోడు, మేజర్‌న్యూస్ : అక్రమంగా బెల్ట్ షాప్‌లు నడిపి గ్రామ అభివృద్ధిని దూరం చేసుకోవద్దు అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమన పల్లి సైదులు గ్రామస్తులను కోరారు. ఆదివారం మండలంలోని గుండ్లోరిగూడెం గ్రామంలో



మునుగోడు ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు బెల్టు షాపులపై గ్రామ కాంగ్రెస్ నాయకులు ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. బెల్ట్ షాపులు నిర్మూలించి గ్రామ అభివృద్ధికి రూ.10 లక్షలు మంజూరు ఎమ్మెల్యే రాజ్ గోపాల్ రెడ్డి చేత మంజూరు చేయించుకోవలన్నారు. బెల్టు షాపుల ద్వారా మద్యం అమ్మకూడదన్నారు. అమ్మితే గ్రామస్తులు స్వచ్ఛంగా పోలీసులకు సమాచారం ఇవ్వాలని పిలుపు నిచ్చారు. గ్రామంలో మద్యం అమ్మితే మేమే దగ్గరుండి పోలీసులకు పట్టిస్తామని మహిళలు, గ్రామస్తులు తెలిపారు. అక్కడే ఉన్న బెల్ట్ షాప్ నిర్వాహకులు తాము అమ్మడం లేదని, ఇక నుండి భవిష్యత్తులో కూడా అమ్మమని అమ్మితే మాపై ఏ చర్యలు తీసుకున్న సిద్ధమేనని హామీ ఇచ్చారు. బెల్ట్ షాప్ నిర్మూలనకు కృషి చేసిన గ్రామ కమిటీకి, బెల్ట్ షాప్ నిర్వాహకులకు ఎమ్మెల్యే చేత ఘన సన్మానం పొందాలని కోరారు. అనంతరం గ్రామ అభివృద్ధికి గ్రామస్తుల సమక్షంలో 5 గురు మహిళలు 5 గురు పురుషులతో గ్రామ అభివృద్ధి కమిటీనీ వేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాల్వాయి చెన్నారెడ్డి, మాజీ సర్పంచ్‌లు చెరుకుపల్లి వెంకన్న, వెంకటేశ్వర్లు, తాటికొండ సైదులు, యువజన కాంగ్రెస్ నాయకులు జంగిలి నాగరాజు, ఈర్ల సత్తయ్య, మహేష్ పాల్గొన్నారు.

# రాజకీయాలకతీతంగా వరద బాధితులను ఆదుకోవాలి



కోదాడ, మేజర్‌న్యూస్ : రాజకీయాలకతీతంగా వరద బాధితులను ఆదుకోవాలని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ కోరారు. ఆదివారం కోదాడ పట్టణంలోని ఆయన నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కోదాడ ప్రజలు వరద బీభత్సంలో చిక్కుకొని నీళ్ల కోసం తిండి కోసం ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రితో మాట్లాడి వెంటనే ప్రజలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. వరద నష్టాన్ని నాయకుల ఇండ్లలో కూర్చొని కాకుండా క్షేత్రస్థాయిలో పరిశీలించి వాస్తవంగా నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం అందించాలన్నారు. నెమలిపురి గురుకుల పాఠశాల విద్యార్థులు మంచినీళ్ల కోసం ఇబ్బందులు పడుతున్నారని, ఇది నాయకులకు కనబడట్లేదని ప్రశ్నించారు. పట్టణంలో పారిశుధ్యం లోపించిందని దోమలు స్వైర వ్యవహారం చేస్తూ ప్రజలంతా అంటువ్యాధులతో జ్వరాలతో మంచానపట్టారని, ప్రభుత్వ వైద్యశాలలో రక్తం రిపోర్టర్ రావడానికి రోజుల తరబడి పడుతుందని అన్నారు. కరోనా సమయంలో కోదాడ ప్రజలకు అండగా నిలబడి ప్రైవేట్ ఉద్యోగులకు వేతనాలు లేక పూట గడవని స్థితిలో ఉన్న సమయంలో నిత్యవసర సరుకులను అందజేసే ఆదుకున్నామని గుర్తు చేశారు. ఈ సమావేశంలో కోదాడ పట్టణ అధ్యక్షులు నయీమ్, మండల పార్టీ అధ్యక్షులు అక్కెనపల్లి జానకి రామాచారి, నల్ల భూపాల్ రెడ్డి, ములుగురి నాగరాజు, తాళ్లూరి శ్రీనివాస్, గట్ల కోటేశ్వరరావు, వెంకటేశ్వర్లు, కల్వకుంట్ల బిచ్చం, పార్టీ మండల నాయకులు, పట్టణ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నల్గొండ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఎన్నిక

నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : నల్గొండ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ నూతన కమిటీని ఆదివారం ఎల్‌పిటి మార్కెట్లో జర్నలిస్టులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఎండి.సయ్యద్(మనం), ప్రధాన కార్యదర్శులుగా ముచ్చర్ల విజయ్



గౌడ్ (ఆంధ్రజ్యోతి), ఉయ్యాల లింగయ్య గౌడ్ (ఆంధ్రప్రభ), గౌరవ అధ్యక్షుడిగా మహ్మద్ గఫూర్(లోకం తీరు), ఉపాధ్యక్షులుగా జాజల క్రిష్ణ(వార్త), చిక్కుల్ల యాదగిరి( ఆంధ్రప్రభ), గౌరవ సలహాదారులుగా కంది వేణుగోపాల్, సోమ చంద్రశేఖర్ (మనస్సాక్షి), కార్యదర్శులుగా పామనగుండ్ల నవీన్ గౌడ్( నేటి వెలుగు), మంగదుడ్ల అనిల్(క్యాపిటల్ ఇన్ఫర్మేషన్)కోశాధికారిగా నిమ్మల కోటి(సూర్య), సహాయ కార్యదర్శులుగా నగార భాస్కర్( ఆంధ్రప్రభ), ఆకాష్ ( నమస్తే తెలంగాణ) మీడియా సలహాదారులు చింతపల్లి నవీన్(ప్రజా ప్రతినిధి), ప్రచార కార్యదర్శులుగా డియస్ యాదవ్(999 ఛానల్), పి. లక్ష్మణ్(మహా విజన్), జిల్లా కార్యవర్గ సభ్యులుగా సత్యం, భాస్కర్ యాదవ్, గోలి నాగరాజు, యాదగిరి, ఆర్.యస్ చారి , ఎన్.గిరి, ఎల్.సత్యంలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతన కమిటీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మర్యాదపూర్వం కలిసి సాలవతో సన్మానించి జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. జర్నలిస్టులు సుదీర్ఘంగా పనిచేస్తూ ఆర్థికంగా వెనుకబడి పోతున్నారని ఎన్ని ప్రభుత్వాలు మారిన జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి సారధ్యంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కృషితో సమస్యలు పరిష్కారం అవుతాయని ఆశిస్తున్నామని తెలిపారు. జర్నలిస్టుల యూనియన్ల ఆశయాలు ఒకటేనని గ్రూపులుగా ఏర్పడకుండా సభ్యత్వాలు నమోదు చేసుకొని ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికల నిర్వహించుకోవాలని అప్పుడే మన హక్కులను సాధించుకోగలుగుతామని అభిప్రాయం వ్యక్తం చేశారు. త్వరలో ప్రెస్ క్లబ్ ఎన్నిక నిర్వహించుకొని నూతన కార్యాలయాన్ని ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు.

# చిన్నారులను ఆశీర్వదించిన పలువురు నాయకులు



చింతపల్లి, మేజర్‌న్యూస్ : ఆదివారం తక్కలపెల్లి గ్రామానికి చెందిన ఏర్పుల నరసింహ కుమారులు, కుమార్తెల నూతన పట్టు వస్త్రాలంకరణ మహెూత్సవ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు సిరసవాడ జగన్ చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ముద్దం రవి, ముద్ధం శీను, పర్షపాక జంగయ్య తదితరులు ఉన్నారు.

ఆదివారం తక్కలపెల్లి గ్రామానికి చెందిన ఏర్పుల నరసింహ



కుమారులు, కుమార్తెల నూతన పట్టు వస్త్రాలంకరణ మహెూత్సవ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు సిరసవాడ జగన్, వివిధ పార్టీల నాయకులు చిన్నారులను ఆశీర్వదించారు. మెతరి యేసు, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సిరెడ్డి, మాజీ ఎంపిటిసి శ్రీశైలం, కాంగ్రెస్ పార్టీ నాయకులు ముద్దం రవి, ముద్ధం శీను, పర్షపాక జంగయ్య తదితరులు ఉన్నారు.

# టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌కు సన్మానం

## శుభాకాంక్షలు తెలిపిన పలువురు



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా నూతనంగా నియామకమైన మహేష్ కుమార్ గౌడ్‌ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు నియోజకవర్గ శాసన సభ్యులు బీర్ల ఐలయ్య మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. వీరి వెంట యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అండేం సంజీవరెడ్డి, మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు, ఆలేరు నియోజకవర్గంలోని అన్ని మండలాల అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ టీపీసీసీ అధ్యక్షులుగా మహేష్ కుమార్ గౌడ్‌ని నియమిచడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్‌లో కష్టపడితే పదవులు దక్కుతాయని చెప్ప డానికి మహేష్ కుమార్ గౌడ్ నియామకమే చక్కటి ఉదాహరణ అన్నారు. మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని వ్యక్తం చేశారు.



**రామన్నపేట :** తెలంగాణ టిపిసిసి అధ్యక్షునిగా బోమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఎన్నికైన సందర్భంగా కాంగ్రెస్ జిల్లా నాయకులు, పారిశ్రామిక వేత్త కూనూరు సాయి కూమార్ గౌడ్ నియామకం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బడుగు బలహిన వర్గల అభ్యున్నతికి ఎంతగానో కృషి చేస్తున్నారని, టిపిసిసి అధ్యక్షులుగా బోమ్మమహేష్ గౌడ్‌ను నియమించినందుకు, కూనూరు సాయి కూమార్ గౌడ్, ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



**రామన్నపేట :** తెలంగాణటిపిసిసి అధ్యక్షునిగా బోమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఎన్నికైన సందర్భంగా సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం యాదాద్రి జిల్లా అధ్యక్షులు కప్పల రవికుమార్ గౌడ్ (పరిటాల) హైదరాబాదులోని ఆయన చాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ టిపిసిసి బోమ్మ మహేష్ గౌడ సంఘం ముద్దుబిడ్డ ఎన్నికైనందున గీత కార్మికుల సమస్యలు వారికి చెప్పుకోవచ్చని,కప్పల రవి గౌడ్ అన్నారు.



**తుంగతుర్తి :** తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ ఆదివారం హైదరాబాదులో నూతనంగా నియమింపబడిన టిపిసిసి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శ్రీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపినారు. వారి వెంట కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



**మోత్కూర్ :** టీపీసీసీ అధ్యక్షులుగా బీసీ నాయకుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఎన్నిక పట్ల బీసీ రిజర్వేషన సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ హర్షం వెలబుచ్చినారు. ఈ సందర్భంగా ఆదివారం జర్నలిస్టులతో మాటలాడుతు గత సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి అనేక సేవలు అందించినందుకు గుర్తుగా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం టీపీసీసీ భాధ్యతలను అప్పగించడం పట్ల హర్షం తెల్పారు. అదేవిదంగా కాంగ్రెస్ పార్టీ అధిష్టానికి కూడ కృతజ్ఞతలు తెల్పారు.రాబోవు రోజులలో అనేక ఉన్నత పదవులను అందుకోవాలని కోరారు. ఈ కార్యక్రమములో నోముల రమేష్,గంజి రాములు,లింగాల సతీష్, రాము తదితరులు పాల్గోన్నారు.



**భువనగిరి :** తెలంగాణ రాష్ట్ర కాంగ్రేస్‌కు నూతన అధ్యక్షులుగా నియమితులైన మహేష్ కుమార్ గౌడ్‌ను టీపీసీసీ డెలిగేట్ సభ్యులు తంగళ్ళపల్లి రవి కుమార్ మర్యాద పూర్వకంగా కలసి శూభాకాంక్షలు తెల్పారు.

**భువనగిరి :** తెలంగాణ రాష్ట్ర కాంగ్రేస్ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌ను



దివారం భువనగిరి మున్సిపాల్ మాజీ చైర్మన్ బర్రె జహంగీర్ భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డితో కలసి శాలువతో,పూలమాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్బంగా బర్రె జహంగీర్ మాటలాడుతు కాంగ్రేస్ పార్టీ ని నమ్ముకుని కష్టపడి పనిచేసే ప్రతి నాయకుని కాంగ్రేస్ అదిష్టానం గుర్తిస్తుందని తెల్పారు.రాబోయో రోజులలో కూడ స్దానిక ఎన్నికలలో,అనుబంద సంఘాలు మరియు ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ పదవులలో,ప్రభుత్వ నామినేటెడ్ పదవులలో కూడ అవకాశం కల్పించాలని కోరారు.

# రామాలయం నిర్మాణానికి విరాళం అందజేత

## బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు మందుల సత్యం



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని కొరటీకల్ గ్రామంలో నూతనంగా నిర్మాణం చేయనున్న శ్రీ రామాలయం గుడి నిర్మానానికి బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు మందుల సత్యం ఆదివారం రూ. 1,01,116/-.విరాళాన్ని కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా విరాళం అందజేసిన మందుల సత్యంను ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో రామాలయ కమిటీ అధ్యక్షుడు అన్నం వెంకన్న, మందుల పాండు, రమేష్ రెడ్డి, చిలక రాజు శంకరయ్య, సిరిగమల్ల నరసింహ, యాదయ్య, ఎంకన్న, మల్లేష్ పాల్గొన్నారు.

# ఎల్‌వోసి అందజేత

చండూర్ మేజర్ న్యూస్‌: మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో రెహాన్ తండ్రి నజీర్‌కి 225000 ఎల్‌వోసి చెక్కు చండూరు మున్సిపాలిటి అధ్యక్షులు అనంత చంద్ర శేఖర్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకటేష్ యాదవ్, ట్రస్మా అధ్యక్షులు కోడి శ్రీనివాసులు, కో ఆప్షన్ మెంబర్ మజ్జు, మాజీ సర్పంచ్ నల్లగంటి మల్లేష్, సంకోజు బ్రహ్మం, గుండూరి జనార్ధన్, జూలురు వెంకటేశం, శంకర్, రాజు, కలీల్, అందించడం జరిగింది.



# భారీ వర్షాలకు కూలిన ఇల్లు



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు మండల పరిధిలోని దోసపహాడ్ గ్రామానికి చెందిన సద్దల లక్ష్మమ్మ ఇల్లు పాతగోడలు కావడంతో వర్షం నీటికి నాని శుక్రవారం కూలింది. దాంతో లక్ష్మమ్మ కుటుంబం వర్షంలో రోడ్డున పడింది. ఎన్నో ఏళ్లుగా నూతన గృహాల కోసం ఎదురు చూసిన ప్రజలకు నిరాశే మిగులుతుంది. గత ప్రభుత్వం గృహలక్ష్మి పథకం పేరు కింద మంజూరు చేసిన ఇళ్లను నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేయగా, కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తుందన్న ఇందిరమ్మ ఇళ్లు నేటికీ కలగానే మిగిలిపోయాయని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నూతన గృహాలు ఇంకా ఎప్పుడు ఇస్తారోనని పాత మట్టి గోడల ఇల్లులు, కిరాయి ఇళ్ళలో నివసించే ఆశగా ఎదురు చూస్తున్నారు. ప్రజాప్రతినిధులు ఇకనైనా ఇల్లులు కట్టుకునే వారికి ఆర్థిక సహాయం అందించి, నూతన గృహాలు మంజురయ్యే విధంగా చర్యలు తీసుకోవా లని కోరుతున్నారు. అయితే కూలిన ఇంటిని ఆర్ఐ రంజిత్ రెడ్డి పరిశీలించారు. ప్రభుత్వం నుండి బాధితులకు సహాయం అందేవిధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## జగిని టెక్స్‌టైల్స్, జగిన దంతవైద్యశాల ఆధ్వర్యంలో

# మట్టివిగ్రహాల పంపిణీ

## మట్టి విగ్రహాలనే పూజించాలి, పర్యావరణాన్ని కాపాడాలి

## డిఎస్పీ శివరాం రెడ్డి, ఎస్సై నాగరాజు



నల్గొండ అర్బన్, మేజర్‌న్యూస్ ః మట్టి విగ్రహాలనే పూజించాలి, పర్యావరణాన్ని కాపాడాలని డిఎస్పీ శివరాం రెడ్డి అన్నారు. జగిని టెక్స్‌టైల్స్, జగిన దంతవైద్యశాల ఆధ్వర్యంలో స్థానిక హైదరాబాద్ రోడ్‌లో ఏర్పాటుచేసిన మట్టివిగ్రహాల పంపిణీ కార్యక్రమంలో డిఎస్పీ శివరాం రెడ్డి, ఎస్సై నాగరాజులు పాల్గొని మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మట్టి వినాయకుల వలన పర్యావరణ పరిరక్షణ వాతావరణ సమతుల్యత ఏర్పడుతుందన్నారు. జగిన టెక్స్‌టైల్స్ అధినేత జగిని వెంకన్న మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా జగిని టెక్స్‌టైల్స్ ఆధ్వర్యంలో మట్టి వినాయకుల పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా ఈ పండుగ కూడా వినాయకులను పంపిణీ చేస్తున్నామన్నారు. మట్టి వినాయాకులనే పూజించాలని కోరారు. అలాగే తమ సంస్థ తరుపున అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టూటౌన్‌ఎస్సై నాగరాజు, డాక్టర్ జగిని ఆదిత్య, దియాన్, అవయుక్త్, పోలీస్ సిబ్బంది, విక్రమ్, నిఖిల్, రవి, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణేష్ ఉత్సవాలు



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : గణేష్ నవరాత్రి సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల్లో వినాయక మండపాల వద్ద భక్తులు శనివారం ప్రత్యేక పూజలు ఘనంగా ప్రారంభించారు. అందులో భాగంగా మండలంలోని దుపహాడ్ గ్రామంలో ఏర్పాటు చేసిన మండపంలో అర్చకులు ఇరువంటి నరేందర్ శాస్త్రి ఆధ్వర్యంలో మల్లేపల్లి కరుణాకర్, శైలజ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చెరుకుపల్లి నాగేశ్వరరావు-ధనలక్ష్మి, జడ వీరయ్య, గడ్డం నరేష్, జడ అభినవ్, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

**నల్గొండ టౌన్ :** గణేష్ ఉత్సవంలో భాగంగా శనివారం పంచముఖ హనుమాన్



ఆలయంలో ప్రతిష్టించిన మట్టి గణపయ్యకు కంచర్ల భూపాల్ రెడ్డి తొలి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అనావృష్టి, అతివృష్టి వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఇకనుంచైనా ప్రజలకు విఘ్నాలు తొలగించి మంచి జరిగేలా చూడాలని ఆ గణేష్‌ని వేడుకున్నానని ఆయన అన్నారు. ఎన్నో సంవత్సరాలుగా పంచముఖ ఆంజనేయ స్వామి వారి దేవాలయంలో మట్టి గణపయ్యను ప్రతిష్టిస్తున్నారనీ.. ఈ గణపయ్యకు తొలి పూజ చేసే భాగ్యం నాకు దక్కడం చాలా అదృష్టమని ఆయన అన్నారు. జాతి ఐక్యతలో భాగంగా ఆనాడు బాలగంగాధర్ తిలక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ గణేష్ ఉత్సవాలు నేటికీ కూడా అదే ఉత్సాహంతో కొనసాగడం సంతోషదాయకమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రావుల శ్రీనివాస్ రెడ్డి, ఉత్సవ కమిటీ చైర్మన్ కర్నాటి విజయకుమార్, కట్ట సూర్య సంపత్, నిదానం పల్లి వెంకటస్వామి, బండ మధుసూదన్ రెడ్డి, వెంకన్న, సిరిగిరి సురేష్ రెడ్డి, పోల జనార్ధన్, నరేష్, వెంకటేశ్వర్లు, మెండు శేఖర్ రెడ్డి, నరసింహ యాదవ్, వివేక్ రెడ్డి పాల్గొన్నారు.



**చింతపల్లి :** ప్రతి ఒక్కరూ దైవ చింతన అలవర్చు కోవాలని నల్లగొండ జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ మాజీ చైర్మన్, చింతపల్లి మాజీ జడ్పీటిసి కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి అన్నారు. వినాయక చవితి పండుగను పురస్కరించుకుని చింతపల్లి మండలం గొల్లపల్లి గ్రామంలో ఆంజనేయ స్వామి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన వినాయకుడికి నల్లగొండ జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ మాజీ చైర్మన్, చింతపల్లి మాజీ జడ్పీటిసి కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలందరికి వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎవరికీ ఎటువంటి ఇబ్బంది తలెత్తకుండా ఉండాలని ఆ గణనాథుని కోరామన్నారు. గణనాథుడి యొక్క కరుణాకటాక్షాలు అందరి మీద ఉండాలని, ఏవరు ఏ పని మొదలుపెట్టినా ఎలాంటి విఘ్నాలు లేకుండా పూర్తియ్యేటట్టు చూడాలని ఆ మహాగణపతిని మనస్ఫూర్తిగా కోరుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ నక్కనమోని ప్రేమలత పరమేష్, మాజీ వార్డు సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా చింతపల్లి మండల వ్యాప్తంగా గణపతికి భక్తులుపూజ నిర్వహించారు. గోడకండ్ల, మాల్ వెంకటేశ్వర్ నగర్ లో మాజీ ఎంపీపీ కొండూరు. భవాని పవన్ కుమార్, ఆలయ కమిటీ చైర్మన్ ఊరే. లక్ష్మణ్, గ్రామ పెద్దలు, అసోసియేషన్ సభ్యులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. యూత్ ఆఫ్ కింగ్స్ ఆధ్వర్యంలో గ్యార పోశయ్య వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. పోలేపల్లి రాంనగర్‌లో బిఆర్‌ఎస్ నాయకులు పడకండి రాజు గ్రామంలోని యూత్ సభ్యులకు విగ్రహాలు ఇచ్చారు. పదో వార్డులో పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. మోగతాల దుర్గయ్య, మల్లేష్ తదితరులు ఉన్నారు.

**భూదాన్‌పోచంపల్లి :** భూదాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రంలో, మండల వ్యాప్తంగా






వినాయక చవితి ఉత్సవాలను శనివారము ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భం గా పురపాలక కేంద్రంలో 101 యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 22ఫీట్ల భారీ గణనాధుని ప్రతిష్టించారు. యూత్ ఆధ్వర్యంలో గణనాధునికి పూజలను అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. గణనాధునికి లడ్డుదాత మల్లికంటి వంశీ మీన దంపతుల సహకారంతో 51 కేజీల లడ్డుని సమర్పించారు. భారీ గణనాధుని చూడడానికి ప్రజలు, మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు వంగూరి బాలకృష్ణ, గౌరవ అధ్యక్షులు చేరాల సుధీర్, ఉపాధ్యక్షులు దొడ్డమోని సురేష్ యాదవ్ ,ప్రధాన కార్యదర్శి వంగూరి సతీష్, సహాయ కార్యదర్శి చేరాల లింగస్వామి, కోశాధికారి వంగూరి శివ శంకర్, క్రీడల కార్యదర్శి దొడ్డమోని దినేష్ యాదవ్, సాంస్కృతిక కార్యదర్శులు దొడ్డమోని ఉదయ్, బాలమైసి నవీన్, గౌరవ సభ్యులు పూప్పాల రవి, వంగూరి క్రాంతి కుమార్, కట్కూరి లింగస్వామి, చేరాల నవీన్, చేరాల కిరణ్ కుమార్, చెక్క శ్రీకాంత్, వంగూరి రాము , చేరాల విక్రం, వంగూరి రాజ్ కుమార్, చేరాల నరేష్, చింతల కుమార్,పుప్పాల శివ, వంగూరి బాలరాజు ,వంగూరి కుమార్, వంగూరి కుమార్,కస్తూరి అనిల్, ధనమోని విజయ్ ,గునిగంటి శేఖర్, దొడ్డమోని వంశీ,అన్నం రాజేష్ ,చిట్టిమల్ల ప్రవీణ్, గునిగంటి శంకర్, పుప్పాల ప్రవీణ్,చేరాల శ్రీకాంత్,ధనమోని శివ, దామెర స్వామి,చేరాల నిఖిల్, చేరాల మహేందర్, దామెర శివ, అనిల్,గాండ్ల సన్నీ, పుప్పాల సతీష్, బాలమైసి అరవింద్, వంగూరి శివ,కౌడే రవి , విష్ణు , వైష్ణవ్ మరియు తదితరులు పాల్గొన్నారు.



**తుంగతుర్తి :** మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాల లోనీ మండపాలలో గణేష్ ఉత్సవ కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహించబడుతున్నాయి. అందులో భాగంగా మండల కేంద్రంలోని వెలుగు పెల్లి రోడ్డులో గల మండపములోని గణేష్ ఉత్సవ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించినారు. పూజారి రాము అయ్యగారు గణపతి పూజా కార్యక్రమాన్ని నిర్వహించగా, పూజా కార్యక్రమంలో మాజీ దేవాలయ చైర్మన్ పులుసు వెంకటనారాయణ గౌడ్ దంపతులు పాల్గొన్నారు. గణనాధుని దర్శనానికి స్థానిక మహిళా భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామి వారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ పులుసు యాదగిరి గౌడ్, ఆర్‌ఎంపీల మండల గౌరవ అధ్యక్షులు ఎస్వి చారి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోలేపాక రామచంద్రు, కోలా వెంకట్రామ నరసయ్య, ఉపేందర్ మరియు మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**మునుగోడు :** వినాయక చవితి పండుగను పురస్కరించుకొని గణేష్ నవరాత్రి



ఉత్సవాలను శనివారం మండల కేంద్రములో నవతరం యూత్ ఆధ్వర్యములో నెల కొల్పినారు. ఈ వినాయక మండపం వద్ద ఆదివారం మునుగోడు ఎంపీటీసీ 1 బొడ్డు శ్రావణి నాగరాజు గౌడ్ దంపతులు గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామీ వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నవతరం యూత్ సభ్యులు వెంకట్, వినయ్,సిద్దు,రాజేష్, సంజయ్, పండు, సిద్దు తదితరులు పాల్గొన్నారు.



**వలిగొండ :** మండల పరిధిలోని లింగరాజు పల్లి గ్రామంలో శ్రీ గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మొదటి రోజు గ్రామంలో ఏర్పాటు చేసిన గణనాథునికి మాజీ సర్పంచ్ గందమళ్ళ దానయ్య గౌడ్ కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహిం చి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేసి అనంతరం ఆయన మాట్లాడుతూ లింగరా జుపల్లి గ్రామ ప్రజలు పాడి పంటలతో సుఖ సంతోషాలతో ఉండాలని శ్రీ విగ్నేశ్వర స్వామిని వేడుకున్నారు ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

**నూతనకల్ :** మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో శ్రీ



శ్రీ గణేష్ నవరాత్రోత్సవాలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా గణనాథుని ఉత్సవ కమిటీ సభ్యులు తాము ఏర్పాటు చేసిన మండపాల వద్దకు గణనాథుని ఊరేగింపుగా ఉయ్యాలలు ఊగుతూ, కోలాటాలు, భజనలు, నృత్యాలు చేస్తూ తీసుకువెళ్లి మండపాల వద్ద గణనాథుని ప్రతిష్టించి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం స్వామివారికి నైవేద్యములు సమర్పించారు. ఈ ఉత్సవాలలో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, యువజన సంఘాల నాయకులు, ఉత్సవ కమిటీ సభ్యులు, భక్త ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

**కోదాడ :** కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా శనివారం వినాయక చవితి పండుగను



ప్రజలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ప్రతి గ్రామంలో, పట్టణంలో వాడ వాడల గణేష్ నవరాత్రుల ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో విగ్రహాలను ఏర్పాటు చేశారు. విగ్రహాల తయారీ కేంద్రం వద్ద నుండి కమిటీ ఆధ్వర్యంలో ఊరేగింపుగా గణనాథులను వేదికల వద్దకు తీసుకువచ్చి పెట్టి ఘనంగా పూజలు జరిపారు. తొమ్మిది రోజులపాటు గణనాథులు పూజలు అందుకోనున్నారు. కోదాడ పట్టణం మొత్తం గణేష్ భక్తులతో సందడి నెలకొన్నది. శ్రీమన్నారాయణ కాలనీలో పొట్లూరు ఈశ్వర రావు బ్రదర్స్ స్థలంలో తొమ్మిది అడుగుల భారీ మట్టి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. గోపిరెడ్డి నగర్ లో రావెళ్ళ కృష్ణారావు ఆధ్వర్యంలో జరిగిన గణేష్ పూజల లో మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు, మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు. విజయ గణపతి దేవాలయం వద్ద జరిగిన పూజల్లో డిఎస్పి శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు.

**కోదాడ :** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పిసిసి డెలికేట్ నెంబర్ చింతకుంట లక్ష్మీనారాయణ రెడ్డి నివాసంలో శనివారం వినాయక చవితి పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంట్లో మట్టి నాయకుని లక్ష్మీనారాయణ రెడ్డి మంగమణి దంపతులు ప్రత్యేక చేసి గణనాథుడికి కావాల్సిన ఆహార పదార్థాలను నైవేద్యంగా పెట్టారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు వంగవీటి రామారావు, ఆవు దొడ్డి ధనమూర్తి, దావల్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా గణేష్ ఉత్సవాలు





చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండల కేంద్రంలో పాటు వివిధ గ్రామాలలో బొజ్జ గణపయ్యకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. చింతపల్లి మండల కేంద్రంలోని రాజరాజేశ్వరి స్వామి దేవాలయంలో 30 మంది యువకులు మాలధారణ చేసి గణపతి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పోలేపల్లి రాంనగర్ కు చెందిన పడకండి రాజు పదోవ వార్డులో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా గ్రామంలో ఉన్న వివిధ వినాయకుల వద్ద పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మండప నిర్వాహకులు పడకంటి రాజును ఘనంగా సన్మానించారు. వేద బ్రాహ్మణులు ఆశీర్వదించారు. ఈ పూజా కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మోగతాల దుర్గయ్య, పడకంటి మల్లేష్, గ్రామ పెద్దలు, యూత్ సభ్యులు, గ్రామ భక్తులు తదితరులు ఉన్నారు.

**రెయిన్‌బో స్కూల్లో :** చింతపల్లి మండలం గోడకొండ మాల్‌లో ది రెయిన్బో గ్రూప్



ఆఫ్ స్కూల్లో బొజ్జ గణపయ్యకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్ కాజ. నవాజ్,ప్రిన్సిపాల్ వీరేశం, ఉపాధ్యాయులు కొల్కులపల్లి. కలమ్మ, చెక్కల శంకర్, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

**దామరచర్ల :** వాడపల్లి గ్రామం గాంధీనగర్ కాలనీలో వినాయకచవితి సందర్భంగా



చైతన్య యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని భక్తులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై భక్తిశ్రద్ధలతో వినాయకుని పూజించారు. ఈ సందర్భంగా యూత్ అధ్యక్షులు ఉప్పుతల శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామంలో కులమతాలకు అతీతంగా అందరూ సమానంగా వినాయకుని పూజించారని అన్నదానానికి సహకరించిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శివకృష్ణ, అమర్నాథ్, నాగేంద్రబాబు, ప్రేమ్ కుమార్, నవీన్, శివ, రాజేష్, మధు, మహేష్, మల్లీదేవన్, వెంకటరావు, తదితరులు పాల్గొన్నారు.

**రామన్నపేట :** గణేష్ నవరాత్రి ఉత్సవాలను శనివారం ఘనంగా భక్తులు ప్రారంభించారు. ఈసందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల్లో మండల కేంద్రంలోని వీధిల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపల వద్ద భక్తులు భక్తి శ్రద్ధలతో గణేష్ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అదివారం రెండవ రోజు మండలంలోని వివిధ గ్రామాల్లో మండల కేంద్రంలోని వీధిల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపల వద్ద భక్తులు భక్తి శ్రద్ధలతో గణేష్ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**శాలిగౌరారం :** వినాయక చవితి సందర్భంగా మండలంలో వేడుకలు వైభవంగా



జరుగుతున్నాయి. గ్రామాల్లో విభిన్న రూపాల్లో వినాయకుడి విగ్రహాలు, ప్రతిమలు మండపాల్లో కొలువుదీరాయి. ఈ సందర్భంగా భక్తులు విగ్నేశ్వరుడి ప్రతిమలను ప్రత్యక్షంగా అలంకరించి పూజలు చేస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా రెండవ రోజు ఆదివారం గురజాల గ్రామంలో యువత పెద్ద ఎత్తున పూజ కార్యక్రమాలను చేపట్టారు. యువత పోటాపోటీగా విగ్రహాలను నెలకొల్పి భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎడ్ల ప్రవీణ్, కోక స్వామి, ఎడ్ల నవీన్, కోక నవీన్, మందుల అజయ్, గూని నరేష్, అనిల్, బన్ని, శివ, గిరి పాల్గొన్నారు.

**మునగాల :** మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో గణేష్ ఉత్సవాలు ఘనంగా ప్రారంభం మయ్యాయి. ఈ సంధర్భంగా గణెష్ విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పూజా కార్యక్రమాలు నిర్వహించి తీర్ద ప్రసాదాలు స్వీకరించారు.

## డీజే ఆపరేటర్లకు, ఫంక్షన్ హాల్ యాజమానులకు

# నోటీసులు ఇచ్చిన అధికారులు



నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఫంక్షన్ హాల్ యజమానులకు,డీజే సౌండ్ సిస్టం ఆపరేటర్లకు మండల పోలీస్ అధికారి మహేంద్రనాథ్ శనివారం నోటీసులు జారీ చేశారు.ఈ సందర్భంగా వారు ఫంక్షన్ హాల్ యజమానులు,డీజే ఆపరేటర్లతో పోలీస్ స్టేషన్ లో మాట్లాడి డీజే సౌండ్ సిస్టం ఉపయోగించడం వలన కలుగు పర్యావసనాలపై కౌన్సిలింగ్ నిర్వహించి వారికి నోటీసులు జారీ చేసి మాట్లాడుతూ తెలంగాణ హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం నాయిస్ పొల్యూషన్ రెగ్యులేషన్ అండ్ కంట్రోల్ రూల్స్, ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ యాక్ట్ 1986 ప్రకారం మండలంలోని డీజే ఆపరేటర్స్, ఫంక్షన్ హాల్ యజమానులకి నోటీసులు ఇచ్చి నవరాత్రి ఉత్సవాలలో గాని, దుర్గామాత నవరాత్రుల్లో గాని ఇంకా ఏ ఇతర ఫంక్షన్లలో డీజే బాక్సును పెట్టి నిబంధనలను ఉల్లంఘించి ప్రజల ఆరోగ్యాన్ని, ప్రజాశాంతిని దెబ్బతీసే విధంగా శబ్ద కాలుష్యాన్ని చేసినట్లయితే చట్టరీత్యా వారిపై చర్యలు తీసుకుంటామని ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఫంక్షన్ హాల్ యజమానులు,డీజే ఆపరేటర్లు పాల్గొన్నారు.

## స్వర్ణగిరి స్వామి వారి దివ్య క్షేత్రంలో

# శ్రీ వినాయక నవరాత్రి ఉత్సవాలు



భువనగిరి మేజర్‌న్యూస్ఃస్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో శ్రీ వినాయక నవరాత్రి ఉత్సవాలు రెండవ రోజు పురష్కరించుకుని స్వర్ణగిరి దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్త శ్రీమాన్ మానేపల్లి రామారావు దంపతులు,వారి కుమారులు శ్రీమాన్ మురళికృష్ణ,శ్రీమాన్ గోపి కృష్ణలు సతీసమేతంగా స్వామి వారికి ఉదయం మహగణపతి అభిషేకం మరియు యాగం ఘనంగా నిర్వహించారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో

# గురుపూజోత్సవం



నూతనకల్, మేజర్‌న్యూస్ : అక్షరాస్యత దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురుపూజోత్సవ కార్యక్రమాన్ని మండల కేంద్రంలోని సమత పారామెడికల్ కాలేజీ ఆవరణలో క్లబ్ అధ్యక్షులు లయన్ ఏలేటి నారాయణరెడ్డి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. జిల్లా కోఆర్డినేటర్ లయన్ గండూరి కృపాకర్ ముఖ్యఅతిథిగా హాజరుకాగా విశిష్ట అతిథులుగా క్లబ్ ఎక్స్టెన్షన్ చైర్మన్ లయన్ నూకల వెంకటరెడ్డి, రీజనల్ చైర్మన్ లయన్ గుడిపూడి వెంకటేశ్వరరావులు హాజరయ్యారు. ఈ సందర్భంగా అతిథి గండూరి కృపాకర్ మాట్లాడుతూ సమాజ నిర్మానంలో ఉపాధ్యాయుల పాత్ర వెలకట్టలేనిదని కొనియాడుతూ వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి ఉత్తమ భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాలని కోరారు. అనంతరం క్లబ్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పెరుమాళ్ళ వసంత రాణి, షేక్ ముంతాజ్ భాను, షేక్ సైదులు, గిలకత్తుల రామస్వామి, మొగుళ్ళ వెంకటనారాయణలను శాలువాలతో సన్మానించి మెమెంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ లయన్ బందు కృష్ణయ్య, కోశాధికారి లయన్ నాగం సుధీర్ రెడ్డి, క్లబ్ కోఆర్డినేటర్ షేక్ నాగుల్ మీరా, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ శాబాది వెంకటరెడ్డి, రాగి బ్రహ్మాచారి, షేక్ యాకుబ్ అలీ, చురకంటి విజయ రెడ్డి, భూరెడ్డి సంజీవరెడ్డి, కోన గంగరాజు, దీకొండ వీరన్న, బయ్య రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 'చలో హైద్రాబాద్'

# విజయవంతం చేయండి

**– ఆర్ఎల్ మూర్తి**



భువననగిరి మేజర్‌న్యూస్ఃప్రభుత్వ సంక్షేమ హస్టల్ సంరక్షణకై,ప్రభుత్వ విద్య పరిరక్షణకై ఈనెల 25న జరుగు కార్యక్రమమును విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్ మూర్తి పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని గిరిజన బాలుర కళాశాల వసతి గృహంలో ఎస్ఎఫ్ఐ ఆద్వర్యంలో సందర్శించినారు.భోజనాలను పరిశీలించడం,వంట రూమ్,తరగతి గదులను సందర్శించినారు.అనంతరం మూర్తి మాటలాడుతు నేటికి అనేక ప్రభుత్వాలు మారిన సంక్షేమ హస్టల్‌లో ఉన్న సమస్యలు తీరడంలేదు అని అన్నారు.సంక్షేమ హస్టల్స్ అన్ని కూడ శిధిలావస్దలో ఉన్నాయని తెల్పారు.వెంటనే స్వంత భవనాలను నిర్మించాలని కోరారు.వార్డెన్స్ సమయపాలనను పాటించడంలేదు అని తెల్పారు.అందుకు నెలకుని ఉన్న సమస్యలను పరిష్కరించుటకు ఈనెల 25వ తేదిన చలో హైద్రాబాద్ కార్యక్రమమును చెపట్టడడం జరుగుతుందని తెల్పారు.పెండింగ్‌లో ఉన్న 8200 కోట్ల స్కార్‌షిప్‌లను వుంటనే విడుదల చేయాలని కోరారు.పెరిగిన ధరలకు అనుకూలంగా చార్టీలను కూడ పెంచాలని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమములో జిల్లా కార్యదర్శి లావుడియా రాజు,జిల్లా సహాయ కార్యదర్శి ఈర్ల రాహూల్, ఉదయ్,ప్రశాంత్ తదితరులు పాల్గోన్నారు.

# రైతు భరోసా నిధులను వెంటనే విడుదల చేయాలి

## సిపిఐఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి



మునుగోడు, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా నిధులను వెంటనే విడుదల చేయాలి అని సిపిఐఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివారం కల్వకుంట్ల గ్రామంలో కామ్రేడ్ పగిళ్ల చిన్న నరసింహనగర్‌లో జరిగిన సిపిఎం 17వ గ్రామ శాఖ మహాసభకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రైతుల పండించిన పంటకు కేంద్ర ప్రభుత్వం మద్దతు ధర కల్పించడంతోపాటు, పార్లమెంటులో సమగ్ర చట్టం చేయాలన్నారు. ప్రజలకు ఇచ్చిన ఆరుగారంటీల హామీని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలన్నారు. మోడీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చాక రైతుల పట్ల వివక్ష చూపుతుందని విమర్శించారు. రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయాలని, ప్రజలకు ఇచ్చిన ఆరు గారంటీలను అమలు చేయాలని, పూర్తిస్థాయిలో రెండు లక్షల రుణమాఫీని చేయాలని, రైతుల ఖాతాల్లో వెంటనే జమ చేయాలన్నారు. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైల హాజరై మాట్లాడుతూ డిండి ఎత్తిపోతల పథకం డీపీఆర్‌ను ఆమోదించాలన్నారు. లేనిపక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు. అలాగే కల్వకుంట్ల గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని, కల్వకుంట్ల నుంచి వెల్మ కన్నె వరకు బీటీ రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం నూతన గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. నూతన కార్యదర్శిగా పగిళ్ల మధు, సహాయ కార్యదర్శిగా బొందు చిన్న నరసింహ, వీరితోపాటు మంది కొంత మందిని కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి మిర్యాల భరత్, సహాయక కార్యదర్శి వరుకుప్పల ముత్యాలు గారు, గ్రామ శాఖ నాయకులు నారబోయిన నరసింహ గారు, బొందు అంజయ్య, అయితగోని యాదయ్య, పగిళ్ల యాదయ్య, కట్ట మారయ్య, పుల్కారం అంజయ్య, జిల్లపల్లి యాదయ్య, పగిళ్ల వెంకన్న, కట్ట ఆంజనేయులు, బొందు సుందరయ్య, చేకూరి బిక్షం, కుక్కల బాలస్వామి, సింగపంగా లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

### మృతుని కుటుంబానికి

# ఇసుక లారీల యజమానుల సంఘం ఆర్థిక సహాయం

మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని వెల్మకన్నె గ్రామానికి చెందిన ఇసుక లారీ డ్రైవర్ కొంక రమేష్ గత నెల 24న ములుగు జిల్లా కొండాపురం ఇసుక రీచ్ కు లోడింగుకు వెళ్లి విధి నిర్వహణలో ఉండగా అకాల మరణం చెందారు.గత సంవత్సరంలోనే అతని భార్య కూడా చనిపోయింది. దీంతో రమేష్ కు ఉన్న ఇద్దరు పిల్లలు అనాథలయ్యారు. విషయం తెలుసుకున్న ఆటోనగర్ ఇసుక లారీల యజమానుల సంఘం సభ్యులు ఆ కుటుంబానికి ఆదుకోవాలని ఇసుక లారీల యజమానుల సంఘం సభ్యులను కోరగా స్పందించినా యజమానులు అందరూ రూ.1,11,000/- నిధులను జమ చేసి ఆదివారం ఆటోనగర్ ఇసుక లారీ యజమానుల సంఘం అధ్యక్షులు సుర్వి రాజుగౌడ్ గారి చేతుల మీదుగా వెల్మకన్నె గ్రామపెద్దల సమక్షంలో కొంక రమేష్ పిల్లలకు అందజేసినారు. ఈ కార్యక్రమంలో ఆటోనగర్ ఇసుక లారీల యజమానుల సంఘం ప్రధాన కార్యదర్శులు లగ్గోని అంజయ్య గౌడ్, కొండె శ్రీశైలం కురుమ, సీనియర్ నాయకులు ఆకుల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు దేవనబోయిన మహేష్ యాదవ్, సంయుక్త కార్యదర్శి భాత్క శేఖర్ యాదవ్, కొసనం శేఖర్ రెడ్డి,కొత్త లింగస్వామి యాదవ్, రావుల శేఖర్, పెట్టుగాళ్ల లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.



# జిట్టా కుటంబ సభ్యులను పరామార్శించిన బీఆర్ఎస్ నాయకులు



భువనగిరి మేజర్‌న్యూస్ః తెలంగాణ ఉద్యమ ప్రజా నాయకుడు జిట్టా బాలకృష్ణరెడ్డి మరణించడంతో,వారి కుటంబం సభ్యులను బీఆర్ఎస్ కు చెందిన కరీంనగర్‌కు చెందిన పార్టీ అధ్యక్షులు జీవి రామకృష్ణారావు,చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవి శంకర్ జిట్టా చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్ళులు అర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామార్శించి ధైర్యం చెప్పారు.పార్టీ అండగా ఉంటుందని తెల్పారు.ఈ కార్యక్రమములో మాజీ మున్సిపాల్ చైర్మన్ అంజనేయులు,భువనగిరి పట్టణ బీఆర్ఎస్ పార్టీ ప్రదాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ ,కౌన్సిలర్ గోమారి సుధాకర్‌రెడ్డి,పాండు,సుభాష్,మహేష్,తదితరులు పాల్గోన్నారు.

# ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యను కలసిన వంగపల్లి మహేందర్



భువనగిరి(మోటకొండూర్), మేజర్‌న్యూస్ ః ఆదివారం హైద్రాబాద్‌లోని రవీంద్రభారతిలో మండల కాంగ్రేస్ వర్కింగ్ ప్రసిడెంట్ వంగపల్లి మహేందర్ ఆద్వర్యంలో ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మరియు యాదాద్రిభువనగిరి జిల్లా కాంగ్రేస్ అధ్యక్షులు అండెం సంజీవరెడ్డిని కలసినారు.ఈ సందర్బంగా ఇద్దరిని ఘనంగా సన్మానించి మండల అబివృద్ధిపై మరియు పలు అంశాలపై చర్చించినారు.రానున్న స్దానిక ఎన్నికలపై కూడ దృష్టి సారించాలని ఎమ్మెల్యే సూచించారు.ఈ కార్యక్రమములో మాజీ మండల అద్యక్షులు సిరబోయిన మల్లేష్ యాదవ్,మోటకొండూరు పట్టణ అధ్యక్షులు అనంతల నవీన్ రెడ్డి,అమ్మనబోలు గ్రామ శాఖ అధ్యక్షులు శిలా బాలకృష్ణ,రేగు చంద్రశేఖర్,బీర్ల అభిమాన సంఘం అధ్యక్షులు బల్ద వెంకటేశ్,గాజుల వెంకటేశ్,యూత్ కాంగ్రేస్ నాయకులు జంపాల నాగ చందర్,ఎండి మంజూరు ఖాన్,రేగు రమేష్ పాల్గోన్నారు.

# స్వాతి నక్షత్రం సందర్భంగా పూర్ణగిరిలో ప్రత్యేక పూజలు

భువనగిరి మేజర్‌న్యూస్ఃమండల పరిదిలోని నమాత్ పల్లి గ్రామములోని పూర్ణగిరిలో ఆదివారం స్వాతి నక్షత్రం సందర్బంగా స్వయంభు శ్రీ సుదర్శన పూర్ణగిరి లక్ష్మి నరసింహ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. లక్ష్మి నరసింహ స్వామి ఉపాసకులు బత్తిని రాములు గౌడ్ స్వామి ఆద్వర్యంలో స్వామి వారికి అభిషేకం,అష్టోత్తరం,అలంకార సేవలను నిర్వహించారు.జిల్లాతో పాటు రాష్ట్రంలోని పలు ప్రాంతాలను నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గోని స్వామి వారి ఆశీస్సులను అందుకున్నారు.ఈ కార్యక్రమములో ఆలయ పూజారి పవన్ కుమార్ శర్మ,కుమార్ గౌడ్,పరమేశ్వర్ గైడ్,వెంకట్‌గౌడ్,గుండాల సత్యనారాయణ, ఇంద్రారెడ్డి, బత్తిని వెంకట్ తదితరులు పాల్గోన్నారు.

# చెక్ డ్యాం నిండడంతో ఆనందంతో మొక్కులు తీర్చుకున్న అన్నదాతలు

ఆత్మకూర్(ఎం) మేజర్‌న్యూస్ఃమండల పరిదిలోని కొరటికల్ బిక్కేరు వాగులో ఇటివల కురిసిన వర్షాలకు చెక్ డ్యాంలో నీరు నిడడంతో ఆనందంతో గంగమ్మ తల్లికి అన్నదాతలు మొక్కులను తీర్చుకున్నారు.ఈ సందర్బంగా అన్నదాతలు మాటలాడుతు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సహకారంతో త్వరతి గతిన యెక్ డ్యాంల నిర్మాణాలు పూర్తి కావడంతో,వర్షాలు సమృద్దిగా పడడంతో చెక్ డ్యాంలలో నీరు నిండడంతో ఆనందంతో అన్నదాలు గంగమ్మ తల్లికి మొక్కులను తీర్చుకున్నామని తెల్పారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యేకు ధన్యవాదంలు తెల్పారు.ఈ కార్యక్రమములో రైతులు లక్ష్మినరసయ్య,బీరయ్య, మల్లయ్య,నర్సయ్య, వెంకన్న, కుమార్, కృష్ణ,పాండు తదితరులు పాల్గోన్నారు.

# భారీ వర్షాలు, వరదల వల్ల జరిగిన నష్టం అంచాలన్ని ఖచ్చితత్వంతో రూపొందించాలి

## రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామాణాభివృద్ధి శాఖ కమీషనర్, సహాయ, శాశ్వత పునర్నిర్మాణ పనుల జిల్లా నోడల్ అధికారి అనితా రామచంద్రన్

*ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో*






భారీ వర్షాలు, వరదల వల్ల జరిగిన నష్టం అంచాలన్ని ఖచ్చితత్వంతో రూపొందించాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామాణాభివృద్ధి శాఖ కమీషనర్, సహాయ, శాశ్వత పునర్నిర్మాణ పనుల జిల్లా నోడల్ అధికారి అనితా రామచంద్రన్ అధికారులను ఆదేశించారు. ఆదివారం నాడు ఆమె నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డితో కలిసి ఇటీవల జిల్లాలో కురిసిన భారీ వర్షాల కారణంగా జరిగిన వివిధ రకాల నష్టం అంచనాలపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. గత నెల 30,31తో పాటు ఒకటి, రెండు, మూడు తేదీలలో రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు వరదలు రావడం వల్ల జరిగిన ప్రాణ ఆస్తి నష్టం అంచనాలను తయారు చేసేందుకు అన్ని జిల్లాల అధికారులను ఆదేశించినట్లు ఆమె తెలిపారు. నల్గొండ జిల్లాలో ఎక్కడైనా మనుషులు, పశువులు చనిపోవడం, పక్కా ఇండ్లు, కచ్చా ఇండ్లు పూర్తిగా కూలిపోవడం, పాక్షికంగా దెబ్బతినడం, గుడిసెలు వర్షానికి కొట్టుకుపోవడం జరిగినట్లయితే ప్రభుత్వ నిబంధనల ప్రకారం అంచనాలను తయారుచేసి వెంటనే సమర్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా నల్గొండ జిలా కలెక్టర్ సి. నారాయణరెడ్డి పూర్తి వివరాలను అంకెలు, ఫోటోలతో సహా పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వెల్లడించారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ అమిత్, అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, ఆర్డీవో రవి, స్పెషల్ డిప్యూటి కలెక్టర్ సుబ్రహ్మణ్యం, తదితర అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# వీధి కుక్కల స్వైర విహారం, ఐదుగురి పై దాడి

## వీధి కుక్కల నివారణ చర్యలు చేపట్టాలి

చండూర్ మేజర్ న్యూస్ః మున్సిపాలిటిలోని విధికుక్కల నివారణ చర్యలను తక్షణమే చేపట్టి పట్టణ ప్రజలను కాపాడాలని బిజెపి మున్సిపల్ పట్టణ అధ్యక్షులు పందుల సత్యంగౌడ్ మున్సిపాలిటి అధికారులను కోరారు. మున్సిపాలిటి పరిధిలోని అంగడిపేటలో శనివారం వీధి కుక్కలు స్వైర విహారం చేసి ఐదుగురిని విచక్షణ రహితంగా తీవ్రంగా గాయపరిచి కాటు వేయడం జరిగింది. ఆదివారం రోజున కుక్కల దాడిలో తీవ్రంగా గాయపడిన వారిని బిజెపి పట్టణ అధ్యక్షులు పందుల సత్యంగౌడ్ మున్సిపాలిటి అధికారులను కోరారు. అంగడిపేటలో శనివారం వీధి కుక్కలు స్వైరవిహారం చేసి ఐదుగురిని విచ క్షణ రహితంగా గాయపరిచి కాటు వేయడం జరిగింది. ఆదివారంనాడు కుక్కల దాడిలో గాయపడిన వారిని పందుల సత్యంగౌడ్ ఆధ్వర్యంలో పరమార్శించి పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చండూరు మున్సిపాలిటీలో చాలా కాలం నుండి 50 నుండి 60 మంది కుక్కకాటుకు బలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారన్నారు. మున్సిపాలిటి అధికారులుకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని అధికారులు వీధి కుక్కల నివారణ చర్యలు తక్షణమే చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు సోమ నర్సింహా, రాష్ట్ర ఓబిసి మోర్చా అధికార ప్రతినిధి కోమటి వీరేశం, సీనియర్ నాయకులు తడకమల్ల శ్రీధర్, ఇరిగి ఆంజనేయులు, సామ వెంటక్ రెడ్డి, ఇరిగి కుమార్, మాదగోని నాగార్జున భూతరాజు స్వామి, పెద్దబోయిన శంకర్, రామశెట్టి, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# బ్రిడ్జి కూలింది బస్ ఆగింది

## త్వరగా బస్ సర్వీస్ తీసుకురావాలి

## సిపిఐ డిమాండ్

## వారం రోజులుగా ప్రయాణికుల కష్టాలు

## 16 గ్రామ పంచాయతీలకు

## అందుబాటులో లేని బస్ సర్వీసులు





చింతలపాలెం, మేజర్‌న్యూస్ ః చింతలపాలెం మండల కేంద్రంలో భారత్ కమ్యూనిస్ట్ పార్టీ ఆధ్వర్యంలో కోదాడ నుండి చింత్రియాలకు బస్‌సర్వీసులను వెంటనే నడిపించాలని రాష్ట్ర మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ఉస్తేల సృజన డిమాండ్ చేశారు. అనంతరం మహిళా సమాఖ్య అధ్యక్షురాలు సృజన మాట్లాడుతూ గత పది రోజుల నుండి కురుస్తున్న టువంఇ భారీ వర్షాలకు కందిబండ వద్ద గల బ్రిడ్జి కూలడంతో కోదాడ నుండి మేళ్లచెరువు, చింతలపాలెం మండలాలలకు బస్ సర్వీస్ నిలిపివేశారని, ఈ వర్షాలకు చాలామంది అనారోగ్యంతో ఇబ్బందులు ఎదుర్కొంటూ పెద్ద ఆస్పత్రికి పోవడానికి బస్సులు అందుబాటులో లేకపోవడం వలన చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని తక్షణమే బస్సు డిపో అధికారులు మేళ్లచెరువు, చింతలపాలెం మండలాలకు బస్‌సర్వీసులను నిర్వహించాలని విజ్ఞప్తి చేస్తున్నామని ప్రజలు ఇబ్బందులు దృష్టిలో ఉంచుకోని త్వరాగా బస్సులు నడపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉస్తేల నారాయణరెడ్డి, సిపిఐ కార్యదర్శి చింత్రియాల రవి, గ్రామ కార్యదర్శి అంకరాజు, మహిళా అధ్యక్షురాలు పద్మ, విరాబాబు, గోనె అంకయ్య, హైమావతి, సత్యం, లక్ష్మి, శ్రీను, నాగయ్య, సిపిఐ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్‌కు

## కురుమ సంఘం ఆధ్వర్యంలో

# 10 లక్షల విరాళం

## ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : కురుమ సంఘం ఆధ్వర్యంలో 10 లక్షల చెక్కును సీఎం రేవంత్ రెడ్డికి అందజేసిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య వరద బాధితులకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్‌కు కురుమ సంఘం ఆధ్వర్యంలో 10 లక్షలు విరాళం. అకాల వర్షాల వల్ల తెలంగాణలో వరదలతో సర్వస్వం కోల్పోయి తీవ్రంగా నష్టపోయిన బాధితులను ఆదుకునేందుకు ముందుకు వచ్చిన కురుమ సంఘం. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయ నిధికి తెలంగాణ కురుమ సంఘం తరఫున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య, శాసనమండలి సభ్యులు ఎగ్గె మల్లేశం, భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పది లక్షల రూపాయలు చెక్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అండెం సంజీవ రెడ్డి తదితరులు ఉన్నారు.

# యాదాద్రి ఆలయంలో స్వాతి పూజలు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : నారసింహుని జన్మ నక్షత్రం స్వాతి నక్షత్రాన్ని పురస్కరించుకొని యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారికి శతఘటాభిషేకం ఆలయ అర్చకులు నిర్వహించారు. స్వాతి నక్షత్రం సందర్భంగా భక్తులు,స్థానికులు అధిక సంఖ్యలో యాదాద్రి కొండ చుట్టూ గిరి ప్రదక్షిణ చేశారు. నారసింహుని జన్మనక్షత్రం సందర్భంగా శత కలశాలను ప్రత్యేకంగా ఏర్పాటు చేసి శత కలశాల లోని జలాలకు ప్రత్యేక పూజలు చేసి పాలు, పెరుగుతో వేదమంత్రాలు, మంగళ వాయిద్యాల నడుమ నరసింహునికి అష్టోత్తర శత ఘటాభిషేకం ఆలయ అర్చకులు నిర్వహించారు. స్వామి వారి అష్టోత్తర శతఘటాభిషేకం పూజలో స్థానికులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. యాదాద్రిఆలయంతోపాటు అనుబంధ ఆలయంలో కూడా యధావిధిగా ఉత్సవాలు నిర్వహణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో అనువంశిక ధర్మకర్త బి.నరసింహమూర్తి ఆలయ ఈవో భాస్కర్ రావు, డీఈఓ డి.భాస్కర్ శర్మ, ఆలయ సిబ్బంది, స్థానికులు, భక్తులు, అధిక సంఖ్యలో పాల్గొని గిరిప్రదక్షిణ చేశారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 1987-88 బ్యాచ్‌కు సంబంధించిన10వ తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం. మండల కేంద్రంలోని దోనూర్ ప్రతాప్ రెడ్డి ఫంక్షన్ హాల్లో ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తమకు పాఠాలు బోధించి, విద్య బుద్ధులు నేర్పిన గురువులు పరంకుశం కృష్ణస్వామి బల్లెపు సత్తయ్యలకు శాలువాలు, మెమొంటోలతో ఘనంగా సన్మానించారు. పాఠశాలలో చదివిన నాటి మధుర స్మృతులను నెమరు వేసుకున్నారు. అనంతరం గ్రూప్ ఫోటోలు దిగి, సామూహిక భోజనాలు చేశారు. 36 సంవత్సరాల తర్వాత కలిసి చదివిన మిత్రులంతా ఒకచోట కలుసుకోవడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. యోగ క్షేమాలను ఒకరినొకరు అడిగి తెలుసుకున్నారు.ఉదయం నుండి సాయంత్రం వరకు ఉల్లాసంగా గడిపారు. ఈ కార్యక్రమంలో మోర జంగారెడ్డి, గోద అచ్చయ్య గౌడ్, కాసుల మధుసూదన్, జూకంటి వెంకటేష్, నల్లబోలు ధర్మారెడ్డి, పబ్బు సత్యనారాయణ, దుర్గాప్రసాద్, అమర్, మమత స్వరూప ఇందిరా, శోభారాణి, రజియా పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్‌కు సన్మానం



కోదాడ, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ అధ్యక్షురాలు కాల్వ సుజాత కోదాడ వచ్చిన సందర్భంగా టౌన్ కాంగ్రెస్ నాయకులు గూడు గుంట్ల సాయి వాసు, నారాయణ వెంపటి ప్రసాద్ ఆమెను ఘనంగా సన్మానించారు.

# వరద బాధితులకు వంట సామాగ్రి పంపిణీ



కోదాడ, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని తొగర్రాయి గ్రామంలో వరద బాధిత కుటుంబాలకు మధ్యాహ్న భోజన జిల్లా అధ్యక్షురాలు నర్సింగోజు గీత వంట సామాగ్రి ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇటీవల వచ్చిన వరదలకు గ్రామానికి చెందిన లక్ష్మి, ధనలక్ష్మి,సుకన్య లకు సంబంధించిన ఇండ్లు ధ్వంసం కావడంతో వంట సామాగ్రి ఒక జత దుస్తులు, దుప్పట్లు , కూరగాయలు మానవతా దృక్పథంతో స్పందించి వారికి అందించినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ వరద బాధితులకు సహాయంగా నిలబడాలి అని ఆమె కోరారు . ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు సోమపంగు రాధాకృష్ణ,లైన్ మెన్ వీరబాబు, హేమ జువెలరీ ప్రోప్రైటర్ నాగయ్య, రఫీ, రమేష్, అడ్లూరు కాలనీ ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షుడు మనోజ్ కుమార్, ఉపాధ్యక్షులు సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## స్వాతి సందర్భంగా

# హనుమంతుడికి ప్రత్యేక పూజలు



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట పట్టణములోని అతి పురాతనమైన ప్రాచీనత సంతరించుకున్న అశ్వద్ధరావివృక్షం కింద కొలువై ఉన్న శ్రీ వీరాంజనేయ స్వామివారి ఆలయంకు ఆదివారం ఆంజనేయ స్వామికి విశేషంగా అర్చనలు, అభిషేక పూజలు ఆలయ అర్చకులు నిర్వహించారు. అభిషేక పూజలో అధిక సంఖ్యలో భక్తులు, స్థానికులు పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. ఎంతో విశిష్టత కలిగిన ఆంజనేయస్వామి వారిని దర్శించుకున్నవారికి సకల, గ్రహ, బాధలుఇతి బాధలు తొలగి పోతాయని ఠాయ్యాల, రంగాచార్యులు ఆలయ ప్రధాన అర్చకులు తెలిపారు.

# నార్త్ కెరోలినా రాష్ట్రంలో బిజెపి కార్యకర్తల సమావేశం

భువనగిరి మేజర్‌న్యూస్ఃనార్త్ కెరోలినా రాష్ట్రంలో చార్లెట్ సిటిలో బిజెపి భారతీయుల సంఘం బాధ్యులు శ్రీ అరవింద్ ఆద్వర్యంలో బిజెపి కార్యకర్తల సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశంనకు బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రదాన కార్యదర్శి పడమటి జగన్‌మోహన్ రెడ్డిని ఈసందర్భంగా ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంనకు చార్లెట్‌కు విచ్చేసిన సిటి ఎమ్మెల్యే హౌస్ సభ్యులు డైమాండ్ హజ్రై భారత దేశంలో రైతులకు అందింస్తున్న రైతులకు ఎలాంటి మద్దతు నిస్తున్నారు.ఏ రకమైన పంటలు పండిస్తున్నారు. ఎలా సబ్సిడిలు అందుతున్నా రైతులకు,రైతులను ఎలా ఆదుకుంటున్నారు అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు.భారతదేశం వ్యవసాయ రంగంగా అక్కడ తయారౌతున్న పంటలను తమ దేశం ఎలా తిగుమతి చేసుకుంటుందో వివరించారు.అనంతరం పడమటి జగన్‌మోహన్ రెడ్డి మాటలాడుతు అమోరికా భారతదేశం సంబందాలు ఇలానే ఉండాలని,నార్త్ కేరొలిన్‌లో ఉన్న భారతీయులకు ఇలానే సహయ సహకారాలు అందివ్వాలని కోరారు.ఈ కార్యక్రమములో సుభాష్,దిలిప్,శేఖర్,ప్రసాద్ ,భరత పాల్గోన్నారు.

